RNI NO. TELTEL/2023/87655

3-04-2025

# దీక్ష ప్రభ

గురువారం

సంపుటి : 03 సంచిక : 2 పేజీలు : 4 | రూ.5

www.deekshaprabha.com

Follow: deekshaprabha

## రియల్ ఎస్టేట్ కోసమే సెంట్రల్ వర్సిటీ భూములు

- ఢిల్లీ పెద్దలకు కప్పం కోసమేనని ఎర్రోళ్ల శ్రీనివాస్ ఆరోపణ

**న్యూఢిల్లీ/హైదరాబాద్, దీక్షప్రభ:** రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్ కోసం సెంట్రల్ యూనివర్సిటీని సీఎం రేవంత్‌రెడ్డి విధ్వంసం చేస్తున్నాడని ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్ మండిపడ్డారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను బీఆర్ఎస్‌వీ, హెచ్‌సీయూ విద్యార్థులతో పాటు ఎమ్మెల్సీ కలిశారు. భూములను కాపాడాలని కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేటీఆర్ ఆదేశాల మేరకు కేంద్రమంత్రిని కలిశామన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ.. మానవత్వం లేకుండా కర్కషత్వంతో రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ–లో 400 ఎకరాలను విధ్వంసం చేస్తున్నారని.. రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్ కోసం యూనివర్సిటీ–ని విధ్వంసం చేస్తున్నారన్నారు. భూములను కాపాడుతామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారని.. భారత జాతీయ పక్షి నెమళ్లు కాపాడాలని ఘోషిస్తున్నాయన్నారు. సుప్రీంకోర్టులో హెచ్‌సీయూ భూములు గెలవగానే.. వాటిని తాకట్టు–పెట్టి రూ.20వేలకోట్ల అప్పు తెచ్చారని.. శత్రుదేశాలపై యుద్ధం చేసినట్లు– హెచ్‌సీయూపై సీఎం, రాష్ట్ర ప్రభుత్వం దాడి చేస్తోందని విమర్శించారు. సీఎం రేవంత్ నీచంగా వ్యవహరిస్తున్నారని.. ఒక జింకను చంపితే ఐదేళ్ల శిక్ష సల్మాన్ ఖాన్‌కు పడితే.. వందల నెమళ్లు.. జింకలను చంపుతున్న రేవంత్‌రెడ్డికి ఎన్నేళ్ల శిక్ష పడాలని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ బ్రోకర్ లా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని.. యూనివర్సిటీ– విధ్వంసంపై రాహుల్ గాంధీ స్పందించాలని డిమాండ్ చేశారు.

# లోక్‌సభలో వక్ఫ్‌చట్ట చట్టసవరణ బిల్లు

- చట్ట సవరణ ఎవరికీ వ్యతిరేకం కాదు
- లేకుంటే పార్లమెంట్ స్థలం కూడావక్ఫ్‌దే అంటారు
- కేంద్రమంత్రి కిరణ్ రిజిజు సంచలన వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, దీక్షప్రభ:** వక్ఫ్ చట్టంపై వాడీవేడీ చర్చ జరిగింది. లోక్‌సభలో బిల్లుపై పలువురు ఎంపిలు తమ అభిప్రాయాలను తెలియచేశారు. వక్ఫ్ చట్ట సవరణ జరగకుంటే...పార్లమెంట్ భవనం కూడా దాని కిందకు వచ్చేదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. కేంద్ర ప్రభుత్వం బుధవారం లోక్‌సభ ముందుకు వక్ఫ్ సవరణ బిల్లును తీసుకు వచ్చింది. ఈ బిల్లును సభలో కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ప్రవేశపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించారు. యూపీఏ హయాంలో ఈ వక్ఫ్ చట్టంలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయని ఆయన ఆరోపించారు. 1970 నుండి ఢిల్లీలో జరుగుతున్న ఒక కేసులో పార్లమెంట్ భవనంతో సహా అనేక ఆస్తులు ఉన్నాయన్నారు. ఢిల్లీ వక్ఫ్ బోర్డు వీటిని క్లెయిమ్ చేసింది.. ఈ కేసు ప్రస్తుతం కోర్టులో ఉందని గుర్తు చేశారు. కానీ అప్పుడు యుపిఏ 123 ఆస్తులను డీనోటిఫై చేసి వక్ఫ్ బోర్డుకు ఇచ్చిందని కేంద్ర మంత్రి రిజిజు పేర్కొన్నారు. అయితే ఈ వక్ఫ్ సవరణ బిల్లు ఈ రోజు లోక్‌సభలో ప్రవేశపెట్టకుంటే.. పార్లమెంట్ భూమి సైతం వక్ఫ్ ఆస్తి అనే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వక్ఫ్ చట్టంలోని పలు క్రూరంగా పరిగణించే అంశాలను తమ ప్రభుత్వం తొలగించిందన్నారు. అంతేకాకుండా.. దక్షిణ భారతంలోని పలు రాష్ట్రాలు తమిళనాడు, కర్ణాటకలోని పలు దేవాలయాలతోపాటు హర్యానాలోని వివిధ గురుద్వార్‌లను ముస్లిం సమాజం వక్ఫ్ భూమిగా క్లయిమ్ చేసిందని రిజిజు ఈ సందర్భంగా వివరించారు. అయితే తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయకూడదంటూ.. ప్రతిపక్షాలకు కేంద్ర మంత్రి రిజిజు చురకలంటించారు. ఈ అంశాన్ని రాజకీయం చేయడానికి ప్రతిపక్షాలు నడుం బిగించాయని మండిపడ్డారు. ఈ బిల్లుపై అన్ని వర్గాల అభిప్రాయాలు తీసుకున్నామని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ బిల్లును తీసుకురాకపోతే.. పార్లమెంట్ భూమిని కూడా వక్ఫ్ ఆస్తిగా చెబుతారని అన్నారు. బిల్లు గురించి విపక్షాలు అసత్య ప్రచారం చేశాయి. అందులోని అంశాలను లేవనెత్తి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయి.



1954లో తొలిసారి వక్ఫ్ చట్టం అమల్లోకి వచ్చింది. అది అప్రజాస్వామికం అని ఆనాడు ఎవరూ చెప్పలేదు. పార్లమెంట్ ఉభయ సభ్యులతో కూడిన జేపీసీకి అభినందనలు. మొత్తం 284 ప్రతినిధులు, 25 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల వక్ఫ్ బోర్డులు జేపీసీలో తమ వాదనలు వినిపించాయి.

మేం బిల్లులో కొన్ని సానుకూల మార్పులు చేస్తే.. మమ్మల్ని ఎందుకు

# రాహుల్ ఆదేశాల మేరకు బిసి కులగణన



## మా రాష్ట్రంలో ఆమోదించిన బిసి బిల్లును ఆమోదించండి

- గుజారత్‌లో అమలుచేయాలని మేం కోరడం లేదు
- మా డిమాండ్‌కు మీరు మోకాలడ్డవద్దు
- జంతరమంతర్ బిసి ధర్నాలో సిఎం రేవంత్ రెడ్డి

**న్యూఢిల్లీ, దీక్షప్రభ:** బీసీ బిల్లు ఆలోచనకు స్ఫూర్తి రాహుల్ గాంధీ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. జనగణనలో కులగణన చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారన్నారు. అందుకే బీజేపీ కుట్రపూరితంగా జనగణన వాయిదా వేస్తోందని మండిపడ్డారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీని బీసీల లెక్కలు అడిగారని తెలిపారు. ఎక్కడ అధికారంలోకి వచ్చినా కుల గణన చేస్తామని పాదయాత్రలో రాహుల్ గాంధీ స్పష్టంగా చెప్పారన్నారు. పార్టీ విధానపరమైన నిర్ణయం తీసుకుందని తెలిపారు. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నిలబెట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అందుకే కుటగణన చేపట్టామని అన్నారు. బుధవారం నాడు ఢిల్లీలోని జంతర్ మంతర్ బీసీ పోరు గర్జనలో సీఎం పాల్గొని ప్రసంగించారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట తెలంగాణలో నిలబెట్టానని తెలిపారు. తండ్రి కొడుకు ఉద్యోగం ఊడకొట్టండి మీకు ఉద్యోగాలు వస్తాయని ఎన్నికల సమయంలో పాదయాత్రలో చెప్పానన్నారు. అన్న ప్రకారమే ఏడాదిలో 59 వేల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. బీసీలది ధర్మబద్ధ కోరిక అది నెరవేర్చాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. బీజేపీ అందుకు సిద్ధంగా లేదని విమర్శించారు. మండల్ కమిషన్‌కు వ్యతిరేకంగా బీజేపీ యాత్ర చేసిందన్నారు. ఇందిరాగాంధీ దళిత్ కాదని.. కానీ ఆమె అందరికీ భూములు ఇచ్చారని.. ఇళ్లు కట్టించారని అన్నారు. అసైన్డ్ భూములు ఇందిరాగాంధీ ఇచ్చారన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల తీర్మానం ఆమోదించిన తేదీ ఫిబ్రవరి 4 అని.. ఫిబ్రవరి 4ను సోషల్ జస్టిస్ డే గా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. తెలంగాణలో కులగణన చేసి బీసీల లెక్క 56.36 శాతం అని తేల్చిందని.. గుజరాత్ సహా దేశంలో ఏ రాష్ట్రంలోనూ కులగణన చేయలేదన్నారు. రాహుల్ గాంధీ మాట ప్రకారం తెలంగాణ మొట్టమొదటి సారి కులగణన చేసిందన్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంచమన్న డిమాండ్ మాత్రమే కాదు, ఉద్యోగ, విద్య రంగంలో కూడా ఈ పెంపు ఉండాలని నిర్ణయించామన్నారు. రిజర్వేషన్ల పెంపు కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న వ్యవహారమని.. అందుకే మేము తీర్మానం చేసి కేంద్రానికి పంపించామని తెలిపారు. మేము మా రాష్ట్రంలో పెంచుకుంటాం అన్నాం. మీ రాష్ట్రంలో చేయమని మేము అడగలేదు. మా రాష్ట్రంలో రిజర్వేషన్లు పెంచితే నరేంద్ర మోదీకి వచ్చిన కష్టమేంటి? మా పిల్లల చదువులు, ఉద్యోగాలు, రాజకీయ అవకాశాల కోసం 42 శాతం ఇవ్వాలని మేం ప్రయత్నం చేస్తుంటే.. మీకు ఏం కష్టం వచ్చింది? మా తీర్మానం ప్రకారం రిజర్వేషన్లు పెంచమని కోరుతూ బీజేపీ నేతలను బీసీ సంఘాలు కలిశాయి. అయినా ఉలుకు లేదు. పలుకు లేదు. అందుకే ఢిల్లీలో బీసీ మహా ధర్నా చేపట్టాల్సిన పరిస్థితి బీసీ సంఘాలకు ఏర్పడిందని సిఎం రేవంత్ అన్నారు. కురుక్షేత్ర యుద్ధంలో చెప్పినట్టు– 'అయిననూ హస్తిన పోయి రావలె'.. అన్నట్లు ఢిల్లీకి వచ్చి ధర్నా చేస్తున్నారు. మా మీద ఆధిపత్యం చెలాయించాలని చూడొద్దు. నిజాం పాలకులకు ఏ గతి పట్టిందో చూశారు. ఆంధ్రా పాలకులకు ఏం జరిగిందో చూశారు. మీరెప్పుడూ ఢిల్లీలో ఉండరు. గల్లీలోకి రావాల్సిందే. చిన్న సాయం చేస్తే జీవితాంతం గుర్తుపెట్టుకునే జాతులు మా బీసీ జాతులు. ఈ జాతులకు అన్యాయం చేస్తే ఎలా మర్చిపోతారు? దేశమంతటా మీరు అమలు చేస్తారా లేదా అని నేను అడగడం లేదు. మా తెలంగాణలో తీర్మానం చేసిన ప్రకారం పెంచమని మాత్రమే అడుగుతున్నాను' అని రేవంత్ అన్నారు.

# అడవులో వణ్య ప్రాణాలు ఘోష వినపడటం లేదా..?

## హెచ్‌సీయూ ఘటన ఫలితం రేవంత్ అనుభవిస్తాడు

### రేవంత్‌ను జైలులో పెడితే కానీ.. రాష్ట్రం ప్రశాంతంగా ఉండదు : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



**హైదరాబాద్, దీక్షప్రభ:** ఎంతమంది మేధావులు, విద్యావంతులు హెచ్చరిస్తున్నా హెచ్‌సీయూ భూములను లాక్కుకుంటున్నారని.. ఇది ఫలితం రేవంత్‌రెడ్డి తప్పక అనుభవిస్తాడని ఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. హెచ్‌సీయూ బయో డైవర్సిటీ పార్క్ విధ్వంసం, భూముల కుంభకోణంలో కాంగ్రెస్ గుంట నక్కల ముఠాపై వెంటనే సుమోటోగా కింది కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972లోని సెక్షన్ 29, అటవీ సంరక్షణ చట్టం 1980లోని సెక్షన్ 2, తెలంగాణ వాల్టా చట్టం 2002లోని సెక్షన్ 35 కింద కేసులు నమోదు చేయాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, అతనికి సహకరిస్తున్న మంత్రులందరిని వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపాలి. అప్పుడే తెలంగాణ సురక్షితంగా ఉంటుంది అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. ఊర్లలో ఎడ్ల బండి మీద ఇల్లు కట్టడానికి వాగు నుండి తట్ట ఇసుకను తీసుకపోతే ఆ బండిని సీజ్ చేసి స్టేషన్‌లో పెట్టే పోలీసులు, రెవెన్యూ అధికారులకు.. అడవిలో వన్యప్రాణుల ఘోష వినిపించడం లేదా..? బుల్డోజర్లు కనిపించడం లేదా? అని ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. అటవీ శాఖా మంత్రి కొండా సురేఖ ఎక్కడ? విద్యార్థులను కిరాయి ఉద్యమకారులన్న రెవెన్యూ మంత్రి పొంగులేటి రియల్ దందాలపై ఉన్నతస్థాయి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. రాఘవ కన్‌స్ట్రక్షన్స్ కడుతున్న కట్టడాలను ప్రజలు ఎవరూ కొనకుండా బహిష్కరించాలి అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు.

# ఎమ్మెల్సీగా నాగబాబు ప్రమాణం

## అభినందించిన మంత్రి అచ్చన్నాయుడు



**అమరావతి, దీక్షప్రభ:** జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. నాగబాబు శాసన మండలి సభ్యునిగా బుధవారం శాసన మండలి చైర్మన్ శ్రీ మోషేన్ రాజు సమక్షంలో ప్రమాణం చేసి బాధ్యతలు చేపట్టారు. గత మార్చి నెలలో జరిగిన శాసన సభ్యుల కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమిలో భాగంగా జనసేన అభ్యర్థిగా పోటీకి దిగిన నాగబాబు శాసన మండలి సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సూచనలకు అనుగుణంగా బుధవారం శాసన మండలిలో ప్రమాణం చేసి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నాగబాబుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు , శాసన మండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ , ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు , నల్లమిల్లి రామకృష్ణారెడ్డి , ఎమ్మెల్సీ జయమంగళ వెంకట రమణ , మాజీ ఎమ్మెల్యే, పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయ భాను తదితరులు శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం నాగబాబు మర్యాదపూర్వకంగా సిఎం చంద్రబాబును కలిశారు.

# క్లైమాక్స్‌కు చేరిన చంద్రబాబు మోసాలు

- సూపర్ సిక్స్ పథకాలకు నిధులు లేవంటూ అబద్దాలు
- తెల్ల రేషన్ కార్డుదాల సంఖ్యను తగ్గించే ఎత్తులు
- స్థానిక ఎన్నికల్లో వేలుపెట్టి భంగపడ్డ టిడిపి
- స్థానిక ప్రజాప్రతినిధులతో వైకాపా అధినేత జగన్



**అమరావతి, దీక్షప్రభ:** చంద్రబాబు మోసాలు క్లైమాక్స్‌కు చేరుకుంటున్నాయని, పి–4 అనే కొత్త మోసాన్ని మొదలుపెట్టాడని, మరోసారి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఫైర్ అయ్యారు.. వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులతో సమావేశమైన ఆయన. కూటమి ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. సమాజంలో ఉన్న 20 శాతం పేదవాళ్ల బాగోగులకు 10 శాతం మందికి అప్పగిస్తాననడం దారుణమన్నారు. రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డులు ఎన్ని ఉన్నాయో చంద్రబాబుకు తెలుసా అన్నారు. రాష్ట్రంలో 1.61 కోట్ల కుటుంబాలు ఉంటే అందులో 1.48 కోట్ల కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డుదారులు ఉన్నారు. వీరంతా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారు. రాష్ట్రంలో ఆదాయ పన్ను కట్టేవారు ఎంతమంది ఉన్నారో చంద్రబాబుకు తెలుసా? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. రాష్ట్రంలో 8.6 లక్షల మంది ఇన్‌కంట్యాక్స్ కడుతున్నారు. ఆయన చెప్పిన ప్రకారం.. ఈ 1.48 కోట్ల మంది కుటుంబాలను 8.6 లక్షల మందికి అప్పగించాలి కదా? ఇన్ని రకాలుగా మోసాలు చేస్తాడు చంద్రబాబు.

# నియోజకవర్గానికి లక్షమంది తరలింపు

### మెదక్, నిజామాబాద్ నేతలకు కెసిఆర్ సూచన



**గజ్వేల్, దీక్షప్రభ:** భారత రాష్ట్ర సమితి పార్టీ రజతోత్సవ మహాసభ సందర్భంగా నియోజక వర్గాల వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహించాలని నేతలకు పార్టీ అధినేత కెసిఆర్ సూచించారు. సభ ఏర్పాట్లపై ఆ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఎర్రవెల్లిలోని నివాసంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాల ముఖ్యనేతలు సమావేశానికి హాజరయ్యారు. ఈ నెల 27న జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లపై కేసీఆర్ పార్టీ నేతలకు దిశానిర్దేశంచేశారు. నియోజకవర్గానికి లక్ష మందికి తగ్గకుండా సభకు తరలించేలా ప్రణాళిక రూపొందించాలన్నారు. మహాసభ ప్రజలకు మనోధైర్యం వచ్చేలా ఉండాలని.. మహాసభకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు– చూసుకోవాలని నేతలకు సూచించారు.

# రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు సహకరించండి

- పెట్టుబడులతో ముందుకు వస్తే అభివృద్ధి సాధ్యం
- నూతన ఆవిష్కరణలకు ఎపి హబ్ కావాలి
- పారిశ్రామికవేత్తలు, విద్యావేత్తలతో భేటీలో చంద్రబాబు

**అమరావతి, దీక్షప్రభ:** రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన 'రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్'ని తీర్చిదిద్దేందుకు... 'వన్ ఫ్యామిలీ–వన్ ఎంటప్రెన్యూర్' సంకల్పాన్ని నిజం చేసేందుకు పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ సంస్థలు, ప్రొఫెసర్లు, మేధావులు ముందుకురావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ నుంచి కొత్తగా పారిశ్రామిక వేత్తలు రావాలని, నూతన ఆవిష్కరణలకు ఏపీ హబ్ కావాలని, అదే స్థాయిలో పెట్టుబడులు కూడా ఆశిస్తున్నామని అన్నారు. అందిరిలో స్ఫూర్తి నింపేందుకే ఇన్నోవేషన్‌కు హబ్‌కు రతన్ టాటా వంటి గొప్ప వ్యక్తి పేరు పెట్టామని చెప్పారు. బుధవారం సచివాలయంలో పలువురు ప్రముఖ పారిశ్రామికవేత్తలు, విద్యావంతులతో 'రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్' గురించి ముఖ్యమంత్రి సమావేశం అయ్యారు. ఆర్టీఐహెచ్ వైస్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న టాటా గ్రూపు, టాటా సన్స్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ సహా మరికొందరు ప్రముఖులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు. భారతీయులు దేశవిదేశాల్లో ఎంటప్రెన్యూర్లుగా ఎదిగారని, అలాగే తలసరి ఆదాయంలోనూ విదేశీయులు కన్నా ఎక్కువ ఆర్జిస్తున్నారని, వారిలో 30 శాతం తెలుగు ప్రజలు ఉన్నందుకు తనకు గర్వంగా ఉందని ముఖ్యమంత్రి అన్నారు. నిజానికి ఇప్పుడు తెలుగు ప్రజలు ఈ స్థాయికి చేరుకోవడానికి తాను మొదటిసారి ముఖ్యమంత్రి అయినప్పుడు తీసుకువచ్చిన సంస్కరణల ఫలితమని చెప్పారు.





# కార్యదర్శిపై ప్రభుత్వ విప్ మండిపాటు

- నిరుపేదలకు ఇల్లు రాకపోవడంపై అగ్రహం

**నర్సింహులపేట,దీక్ష ప్రభ:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో..అర్హులైన నిరుపేదలకు జాబితాలో చోటు రాకపోవడంపై పంచాయతీ కార్యదర్శి పై ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్ మండిపడ్డారు. మంగళవారం నర్సింహులపేట మండలం వంతడపల గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. ఇటీవల మండలంలోని వంతడపల గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశారు.అందులో 104 మందికి ఇందిరమ్మ ఇళ్లకు పట్టాలు మంజూరు కాగా.. 64 మంది లబ్ధిదారుల జాబితాను ఎంపిక చేశారు. కానీ కిరాయికి ఉన్న నిరుపేదలకు అన్యాయం జరిగిందని..కార్యదర్శి యాఫ్ పేరుతో ఇష్ట రీతిగా ఏదైనా చేసి ఉంటే.. అర్హులైన నిరుపేదలను గుర్తించాలని తాహసిల్దార్ నాగరాజుకు సూచించారు. ఇల్లు ఉన్న వాళ్ళకే జాబితాలో చోటు కల్పించారని.. ఇల్లు లేని వారికి జాబితాలో లేదన్నారు.మొదటి విడతలో రానివారికి.. రెండో విడతలో వచ్చేలా కృషి చేస్తామన్నారు. గ్రామస్తులు ఎవరు కూడా అధైర్యపడొద్దని.. నిరుపేదలైన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని ఎమ్మెల్యే సూచించారు.

# తహసిల్దార్, ఎంపీడీవో, వీఆర్వోలు కార్యదర్శులతో


- మత్స్యశాఖ ఎన్ఫోర్స్మెంట్ కమిటీ ఏర్పాటు



**నందికొట్కూర్,దీక్ష ప్రభ:** కృష్ణా పరివాహక ప్రాంతమైన శ్రీశైలం మిగులు జలాల్లో మత్స్యకారులు అలవి వలలను చేపల వేటలో ఉపయోగిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని నందికొట్కూరు తహసిల్దార్ శ్రీనివాసులు మత్స్యకారులను హెచ్చరించారు. బుధవారం నందికొట్కూరులోని తాసిల్దార్ కార్యాలయంలో మత్స్యశాఖ నంద్యాల జిల్లా జాయింట్ డైరెక్టర్ ఏవి రాఘవరెడ్డి,ఏడిఏ శ్యామల ,స్థానిక ఎఫ్ డి భరత్,లు తాసిల్దార్ శ్రీనివాసులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ..శ్రీశైలం మిగులు జలాల్లో మత్స్య సంపాదన పెంపొందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని వీటిని మత్స్యకారులు ఉపయోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని వారు కోరారు. కృష్ణానది మిగులు జలాల్లో చేపల వేట కొనసాగిస్తున్న మత్స్యకారులు అలవి వలలను ఉపయోగించరాదని వారు అన్నారు.అలివి వలలు ఉపయోగించినట్లయితే మత్స్య శాఖ ఆధ్వర్యంలో కృష్ణ జిల్లాల్లో ప్రతి ఏడాది 18 లక్షల నుండి 20 లక్షల వరకు చేప పిల్లలను వదలడం జరుగుతుందన్నారు. అయితే అలవి వలలను వేటలో ఉపయోగించడం వల్ల చిన్న చేపలు కూడా వస్తాయని వారు చెప్పారు. ఆలవి వలలను నిషేధించేందుకు ఆయా మండలాల పరిధిలోని తాసిల్దార్లు ,ఎంపీడీవోలతో ,వీఆర్వోలు, కార్యదర్శులతో మత్స్యశాఖ ఎన్ఫోర్స్మెంట్ కమిటీని ఏర్పాటు చేసిందని వారు తెలిపారు. ఈ ఎన్ ఫోర్స్ మెంట్ ఆధ్వర్యంలో అకస్మిక దాడులు చేయడం జరుగుతుందన్నారు. ఈ దాడుల్లో పట్టుబడ్డ మత్స్య కార్మికులకు ప్రభుత్వం నుండి వస్తున్న సంక్షేమ పథకాలను నిలిపివేయడం జరుగుతుందన్నారు. కృష్ణా పరివాహక ప్రాంతాల గ్రామాలలో దాదాపు 4000 మంది లైసెన్స్ కలిగిన మత్స్యకారులు ఉన్నారని వారు తెలిపారు.కృష్ణా నదులు మత్స్య సంపదను కాపాడేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మత్స్యశాఖ అధికారులు కోరారు.

# ప్రజా ప్రభుత్వం ద్వారా విప్లవాత్మకమైన మార్పు

- కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు రాథోడ్ వినోద్ కుమార్



**జహీరాబాద్,దీక్ష ప్రభ:** దేశంలో ఏ రాష్ట్రంలో పంపిణీ చేయని విదంగా ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం కార్యక్రమాన్ని బుధువారం ఉదయం కోహీర్ మండల పరిధిలో పిచేర్యాగడి పాత తాండ గ్రామ పంచాయతీలో కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు రాథోడ్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులతో కలసి వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా రాథోడ్ వినోద్ కుమార్ మాట్లాడుతూ..పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేసింది.అణగారిన, బడుగు, బలహీన వర్గాల దళిత,గిరిజన,బీసీ,మైనారిటీ ప్రజలకు ఆహార భద్రత కల్పించాలి అన్నదే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ సంకల్పము.దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సంబంధించి ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తుందని అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మెదటి నుండి పేద ప్రజల పక్షపాతి అని అన్నారు. అణగారిన,బడుగు,బలహీన వర్గాలదళిత ,గిరిజన,బీసీ,మైనారిటీ ప్రజలకు ఆహార భద్రత కల్పించాలి అన్నదే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ సంకల్పము ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) పథకాన్ని డెబ్బై మూడు సంవత్సరాల క్రితం 1957లో మాజీ ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ప్రవేశపెట్టారని అని అన్నారు.గత ప్రభుత్వంలో పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులు డీలర్లతో కుమ్మక్కై ఉదాసీనంగా వ్యవహరించడం వల్ల దొడ్డు బియ్యం దారితప్పి కోళ్ల ఫారాలు, బీర్ల కంపెనీలు,హెూటళ్లు,తోపుడు ఇడ్లీ,దోసెల బండ్లకు చేరుతూ అవినీతి,అక్రమాలకు ఆలవాలం కావడంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అంకురార్పణకు శ్రీకారం చుట్టింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు చౌహన్ మేఘునాథ్,డీసీసీ బ్యాంక్ డైరెక్టర్ చౌహన్ లస్కర్ నాయక్,కాంగ్రెస్ నాయకులు రామావత్ విజేందర్,గోపాల్ రాథోడ్,దశరథ్,సునీల్,సురెష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అంబలి కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- పోల రాఘువేంద్ర దీప్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంబలి కేంద్రం ఏర్పాటు
- ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు పోల విఠల్ రావు గుప్తా



**కోటగిరి,దీక్ష ప్రభ:** వేసవిలో ఎండ తీవ్రతను తగ్గించడానికి ఏర్పాటు చేసిన చలివేంద్రం,అంబలి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని నిజామాబాద్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పోల విఠల్ రావు గుప్తా పేర్కొన్నారు. బుధవారం కోటగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో పోల రాఘువేంద్ర,దీప్తి చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యం తో పోల సాయి,స్నిగ్ధ జ్ఞాపకార్థంతో ఏర్పాటు చేసిన చలివేంద్రం అంబలి కేంద్రాలను గ్రామ పెద్దలతో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ వేసవిలో ఎండలు అధికంగా ఉన్నాయని గ్రామ ప్రజలతోపాటు బాటసారుల అవసరాల నిమిత్తం ఇతర గ్రామాల నుంచి వచ్చే ప్రజలు, ప్రయాణికులు ఈ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.వేసవిలో ప్రజలు డిహైడ్రేషన్కు గురవుతున్నందున రాగి ఎంబల్లి కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు రాగి అంబలి తాగటం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు లభిస్తాయి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మాశెట్టి రాజు గుప్తా,పాషా సేట్,గజానన్ సేట్,హనుమాన్లు,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మహా చండీ సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహెూత్సవం



- పాల్గొన్న కాట శ్రీనివాస్ గౌడ్ దంపతులు

**పటాన్ చెరు,దీక్ష ప్రభ:** పటాన్‌చెరు మండలం నందిగామ గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు శ్రీ ఎల్లగోని విక్రమ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మహా చండీ సాహిత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహెూత్సవం ఘనంగా జరిగింది.ఈ మహెూత్సవంలో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ తన సతీమణి,సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధాతో కలిసి పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకుని వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..దేవాలయాల అభివృద్ధికి, భక్తుల సేవకు అవసరమైన సహాయ సహకారాలను అందించేందుకు మా పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు.



### ఎల్లమ్మ తల్లి దేవాలయ ప్రథమ వార్షికోత్సవంలో పాల్గొన్న కాట...

పటాన్‌చెరు మండలం కర్దనూర్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ తల్లి దేవాలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, బీరంగూడ గుట్ట ఆలయం చైర్మన్ సుధాకర్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# సాధారణ ప్రసవాలే గర్భిణీలకు సురక్షితం

- డాక్టర్ ఎన్ శ్వేత

**నందికొట్కూర్,దీక్ష ప్రభ:** సిజేరియన్ ప్రసవాల కన్నా సాధారణ ప్రసవాలే గర్భిణీలకు సురక్షితం స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ ఎన్ శ్వేత అన్నారు బుధవారం నందికొట్కూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలతో సాధారణ కానుపులపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ శ్వేత మాట్లాడుతూ సాధారణ ప్రసవం (నార్మల్ డెలివరీ) అనేది సిజేరియన్ సెక్షన్ (సి-సెక్షన్) అవసరం లేకుండా, సహజ రీతిలో శిశువు జన్మించే ప్రక్రియ. ఈ విధానం తల్లి ఆరోగ్యానికి మరియు శిశువు అభివృద్ధికి అనుకూలంగా ఉంటుంది అని తెలిపారు. సహజ ప్రసవాన్ని ప్రోత్సహించడానికి గర్భధారణ సమయంలో స్త్రీలు సమతుల ఆహారం తీసుకోవాలి సూచించారు, రోజుకు ఒకసారి సరైన సమయంలో వ్యాయామం చేయాలి, మరియు వైద్యుల సూచనలను తప్పనిసరిగా పాటించాలి గర్భిణీలకు సూచించారు. సాధారణ ప్రసవం వల్ల శరీరానికి త్వరగా కోలుకునే అవకాశం ఉంటుంది మరియు శిశువుకు తల్లి పాల ద్వారా శక్తివంతమైన రోగనిరోధక శక్తి లభిస్తుంది అని తెలిపారు. అందుకే, వైద్యుల సూచనల మేరకు ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించి, సాధ్యమైనంత వరకు సహజ ప్రసవాన్ని ప్రోత్సహించాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో హెడ్ నర్స్ భువనేశ్వరి గారు, స్టాఫ్ నర్స్ సుప్రియ మరియు గర్భిణులు పాల్గొన్నారు.

# వాక్స్ బోర్డ్ చట్ట సవరణ బిల్లు ఉపసంహరించుకోవాలి

- ఎస్. డి. పి. ఐ

**నందికొట్కూర్,దీక్ష ప్రభ:** వాక్స్ బోర్డ్ చట్ట సవరణ బిల్లు ఉపసంహరించుకోవాలని నందికొట్కూరు పట్టణం పటేల్ సెంటర్ నందు వాక్ఫ్ సవరణ బిల్లుకు వెతిరేకంగా ముస్లిం మతపెద్దలు, జమియిత్ ఉలమాలు,ముస్లిం సోదరులు, ఎస్ డి పి ఐ నాయకులు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ డి పి ఐ జిల్లా సభ్యులు అబ్దుల్ రెహ్మాన్ మరియు నందికొట్కూరు అసెంబ్లీ సభ్యులు ఆరిఫ్ మాట్లాడుతూ బిజెపికి అనుకూలంగా ఉన్న వారిని కమిటీలో నియమించుకొని ప్రతిపక్షాల యొక్క అభిప్రాయాలను సూచనలను పరిగణంలోకి తీసుకోకుండా నేడు వాక్స్ బోర్డ్ చట్ట సవరణ బిల్లు ముందుకు తీసుకు రావడం విచారకరమన్నారు. వీటిపై పార్లమెంటులో చర్చించేందుకు సమయం ఇవ్వాలని ప్రతిపక్షాలు అడుగుతున్న లెక్కచేయకుండా ఆమోదానికి పెట్టడం జరిగిందని వారు ఆరోపించారు. వాక్ఫ్ సవరణ బిల్లును ఉపసంహరించకపోతే ఇటువంటి నిరసనలు మున్ముందు తీవ్రతరం చేస్తామని తెలిపారు.




# రేషన్ కార్డున్న ప్రతిఒక్కరికి సన్నబియ్యం అందజేత

- పేదోళ్ళు సన్నబియ్యం తినాలనే లక్ష్యం కాంగ్రెస్ పార్టీది
- నియోజక వర్గంలో నేటికి వెయ్యికోట్ల రూపాయలతో అభివృద్ధి
- మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు





**మెదక్ ప్రతినిధి,దీక్ష ప్రభ:** రేషన్ కార్డున్న ప్రతి ఒక్కరికి సన్నబియ్యం అందజేయడమే రాష్ట్ర ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని మెదక్ ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్ అన్నారు. బుధవారం మెదక్ పట్టణంలోని పోస్టాపీస్ సమీపంలోని రేషన్ దుకాణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఉగాది కానుకగా సన్నబియ్యం పథకాన్ని ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా జాయింట్ కలెక్టర్ నగేశ్, ఆర్డీఓ రమాదేవి,మెదక్ ఎమ్మార్వో లక్ష్మణ్ బాబు, ఆర్.ఐ. లక్ష్మణ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పేదోళ్ళు సన్నబియ్యం తినాలనే ముఖ్య లక్ష్యం కాంగ్రెస్ ప్రభుత్వంది అని ఆయ గుర్తుచేశారు. అంతే కాకుండా పేదలకు రేషన్ కార్డులపై దొడ్డు బియ్యం బదులు సన్న బియ్యం ఇస్తామని అన్ని ప్రధాన పార్టీలు ఎన్నో ఏళ్లుగా చెబుతూనే వచ్చాయని ఆయన అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో ఇది కూడా ఒకటి అని ఆయన గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత ఖరీఫ్ సీజన్‌లో రైతుల నుండి క్వింటాకు రూ.500 బోనస్ ఇచ్చి 24 లక్షల టన్నుల సన్న వడ్లను కొనుగోలు చేసిందని ఆయన గుర్తుచేశారు. వాటిని మిల్లింగ్ చేయించి, వచ్చిన బియ్యాన్ని రేషన్ లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్లు స్పష్టం చేశారు. అంతే కాకుండా సంవత్సర కాలంలోనే మెదక్ నియోజక వర్గంలో దాదాపు వెయ్యి కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ పవన్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు గౌడ్, తాజా మాజీ మున్సిపల్ చైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్, తాజా మాజీ కౌన్సిలర్ లు దాయర రాజలింగం,లక్ష్మినారాయణ గౌడ్,రాగి అశోక్,దొంతి లక్ష్మి ముత్యం గౌడ్,గోదల సాయి, దుర్గప్రసాద్,సమీ,బొద్దుల క్రిష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు లల్లూ, గూడూరి శంకర్, దేవులా,గాడి రమేశ్, నాగరాజు,బట్టి సాయి, అశోక్, ఎం.డి.సూఫి, ముజాంబిల్, మైసన్, అబ్బు, సాదిక్, కొండ శ్రీను, ప్రవీణ్, సుభాష్ చంద్రబోస్, చింతల శ్రీనివాస్, శివరామక్రిష్ణ,గంట రాజులతో పాటు తదితరులు పాల్గోన్నారు.

# అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నారని ముగ్గురు పిల్లల్ని చంపిన కన్న తల్లి

- పోలీసుల అదుపులో హంతకురాలు రజిత, ప్రియుడు సూరు శివ కుమార్
- వివరాలు వెల్లడించిన సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్




**పటాన్ చెరు,దీక్ష ప్రభ:** అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నారని ముగ్గురు పిల్లలని ఊపిరాడకుండా చంపేసింది. ఇందుకు సంబంధించిన వివరాలను బుధవారం సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ వెల్లడించారు.రజిత ఏ లావణ్యకు ఇంటర్మీడియట్ 2వ సంవత్సరం చదువుతున్న సమయం (2013)లో తనకన్నా వయస్సులో 20 సంవత్సరాలు పెద్ద వాడైన అవురించింతల చెన్నయ్యతో వివాహం జరిగింది. వీరికి ముగ్గురు సాయి పిల్లలు కృష్ణ(12), మధుప్రియ(10) గౌతమ్(8) ఉన్నారు. వీరి స్వస్థలం మెధక్ పల్లి గ్రామం, తలకొండపల్లి మండలం రంగారెడ్డి జిల్లా గత 3సంవత్సరాల క్రితం నుంచి అమీన్ పూర్ పరిధిలోని బీరంగూఢ,రాఘవేంద్ర కాలనీలో నివాసం ఉంటున్నారు. చెన్నయ్య వాటర్ ట్యాంకర్ డ్రైవర్ గా, రజిత ఏ లావణ్య ప్రైవేట్ స్కూల్ టీచర్ గా పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. సుమారు 6 నెలల క్రితం రజిత ఏ లావణ్య 10వ తరగతి క్లాస్మేట్స్ అందరూ కలిసి ఆత్మీయ సమ్మేళనం జరుపుకుందామని ప్లాన్ చేసుకుంటున్న సమయంలో తన 10వ తరగతి క్లాస్ మేట్ అయిన శివతో స్నేహం ఏర్పడి రోజు చాటింగ్, కాల్స్,వీడియో కాల్స్ మాట్లాడేవారు.చాలా సార్లు శారీరకంగా కూడా కలవడం జరిగింది. రజిత ఏ లావణ్యకు, చెన్నయ్యకు ఎక్కువ ఏజ్ గ్యాప్ ఉండడం వల్ల మొదటి నుండే రజితకు చెన్నయ్య అంటే ఇష్టం ఉండేధి కాదు,తరచూ గొడవలు పడేవారు.శివ కలిసినప్పటి నుండి రజిత జీవితం ఆనందంగా ఉందని, శివకు పెళ్లి కాకపోవడంతో ఎలాగైనా అతన్ని పెళ్లి చేసుకుని జీవితాంతం సుఖంగా ఉండాలని భావించి పెళ్లి చేసుకోమని శివను అడిగింది.రజిత పిల్లలు లేకుండా ఒంటరీగా తనతో వస్తానంటే ఖచ్చితంతా పెళ్లి చేసుకుంటా అని చెప్పడంతో శివను పెళ్లి చేసుకోవాలంటే పిల్లల అడ్డు తొలగించుకోవాల్సిందే అని నిర్ణయించుకుంది. గత నెల 27 సాయంత్రం 6 గంటలకు పిల్లలను చంపేస్తాను అని శివకు చెప్పగా ఆ పని చేయాలని అన్నాడు.అదే రోజు రాత్రి తన భర్త భోజనం చేసి రాత్రి 10 గంటలకి ట్యాంకర్ తీసుకొని చందానగర్ వెళ్ళగా అదే మంచి సమయం అని భావించిన రజిత,మొదటగా పెద్ద కొడుకు సాయికృష్ణను,కూతురు మధుప్రియ ఆతర్వాత చిన్న కొడుకుని గౌతమ్ ను ఇలా ముగ్గురిని ఒకరి తరువాత ఒకరిని ముక్కు, మూతిపై టవల్ వేసి,చేతితో గట్టిగా అధిమి పట్టుకొని,ఊపిరాడకుండా చేసి, చంపివేసినట్లు విచారణలో తేలింది. ఏ-1, ఏ-2 లు కుట్ర పన్ని పిల్లల్ని అడ్డు తొలగించుకోవాలని ఏ-2 ప్రొత్సహించగా ఏ-1 అత్యంత కిరాతకంగా ముగ్గురు పిల్లలను ఊపిరాడకుండా చేసి చంపివేసిందని,నిందితులిద్దరిని అదుపులోకి తీసుకుని రిమాండుకు తరలించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో పటాన్ చెరు డీఎస్పీ రవీందర్ రెడ్డి,అమీన్ పూర్ ఇన్స్పెక్టర్ నరేష్,పటాన్ చెరు డీఐ రాజు ఇన్స్పెక్టర్,అమీన్ పూర్ ఎస్ఐ సోమేశ్వరి, తదితరులు ఉన్నారు.



## ప్రశాంతంగా ముగిసిన పది పరీక్షలు

**నర్సింహులపేట,దీక్ష ప్రభ:** నర్సింహులపేట మండల వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు మంగళవారం ప్రశాంతంగా ముగిశాయి. మండలంలోని ఆదర్శ పాఠశాల, జెడ్పీఎస్ఎస్ పెద్దనాగారం, %శ్రీ%జెడ్పీఎస్ఎస్ నర్సింహులపేట,కెజీబీవీ పాఠశాలలకు..స్థానిక మోడల్ పాఠశాలలోని పరీక్ష కేంద్రంలో 225 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. ఎక్కడా మాస్ కాపీయింగ్గానీ, మాల్ ప్రాక్టీస్గానీ జరగలేదని, పరీక్ష లు ప్రశాంతంగా ముగిసినట్టు ఎంఈఓ రామ్మోహన్ రావు,చీఫ్ సూపరింటెండెంట్ కృష్ణయ్య తెలిపారు. ఎక్కడా సమస్యలు తలెత్తకుండా విజయవంతంగా నిర్వహించడంలో మండల స్థాయి పరిశీలకులు ముఖ్యపాత్ర వహించారన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్యశిబిరాల ఏర్పాటుతో పాటు 144 సెక్షన్ విధించడం, పోలీస్ల బందోబస్తు, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడంలో అధికారులు చేసిన కృషిని అభినందించారు.

## పలువురిని పరామర్శించిన యెండల లక్ష్మీనారాయణ




**కోటగిరి,దీక్ష ప్రభ:** కోటగిరి మండల కేంద్రంలో పలు బాధిత కుటుంబాలను బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీ నారాయణ బుధవారము పరామర్శించారు. కోటగిరి మండల కేంద్రానికి చెందిన చిత్తరి హన్మాండ్లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కోటగిరి మీది గల్లికి చెందిన రాయకూర్ మానస బిడ్డకు జన్మనిచ్చిన పదిహేను రోజులకే పిడ్స్ రావటంతో ఆమె మృతి చెందారు. వీరి కుటుంబాలను యెండల లక్ష్మీనారాయణ కోటగిరి మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు ఏముల నవీన్ తో కలిసి పరామర్శించి ధైర్యం చెప్పారు.అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ బీజేపీ నాయకులు పుల్లెల మోహన్ రావు,మామిడి శ్రీనివాస్,బర్ల మధుకర్, రోషన్,చిత్తరి రాజు,తదితరులు ఉన్నారు.

## ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు




**కోటగిరి,దీక్ష ప్రభ:** కోటగిరి మండల కేంద్రంలో బుధవారము సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలను తెలంగాణా రాష్ట్ర గీత పనివాళ్ల సంఘం ఆద్వర్యంలో స్థానిక గౌడ సంఘంలో ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా గీత పనివాళ్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి విఠల్ గౌడ్ మాట్లాడుతూ..బహుజనులకు రాజ్యాధికారం కోసం సర్వాయి పాపన్న గౌడ్ చేసిన సేవలకు గాను ఆయన విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై నెలకొల్పాలని డిమాండ్ చేశారు. కల్లు గీత చెట్లకు జమీందారులు కిస్తు వేస్తే వారికి వ్యతిరేకంగా పోరాడి గౌడ జాతిని ఆదుకున్న వ్యక్తి పాపన్న గౌడ్ అన్నారు.ఈ కార్యక్రమంలో కోటగిరి గౌడ సంఘం కార్యదర్శి గంగా ప్రసాద్ గౌడ్, గీత కార్మికులు ప్రకాష్ గౌడ్, కృష్ణ, శ్రీనివాస్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్,సాయి కృష్ణ గౌడ్, ప్రశాంత్ గౌడ్, గౌడ సంఘం యువకులు సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.



## పేదవాడి సంక్షేమమే మా లక్ష్యం

- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**అమీన్ చెరు,దీక్ష ప్రభ:** పేదవాడి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డులో గల పౌరసరఫరాల దుకాణంలో రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వం అందిస్తున్న ఈ సదవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి సన్నబియ్యం కొనుగోలు చేసి అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, అమీన్ పూర్ మాజీ ఎంపీపీ దేవానంద్,మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి,మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గిత్త జయసూర్య




**నందికొట్కూర్,దీక్ష ప్రభ:** నందికొట్కూరు నియోజవర్గం కొత్తపల్లి మండలం ఎంపీడీఓ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ ( ప్రజాపిర్యాదుల స్వీకరణ ) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి సమస్యల వినతులను స్వీకరించి వారి సమస్యల పరిష్కారానికి సంబందిత అధికారులతో చర్చించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆదేశించిన నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య,ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొనడం జరిగింది.

## సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎంఆర్

**రామచంద్రాపురం,దీక్ష ప్రభ:** రాష్ట్ర ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా అందిస్తున్న సన్నబియ్యాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు.రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ఎస్ఎన్ కాలనీలో గల రేషన్ దుకాణంలో ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, భారతీ నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, తహశీల్దార్ సంగ్రామ్ రెడ్డి, నాయకులు పరమేశ్ యాదవ్, పర్స శ్యామ్ రావు, ఐలేష్, రాజు, మవీన్ గౌడ్,తదితరుదితరులు పాల్గొన్నారు.

## వాక్స్ బోర్డ్ చట్ట సవరణ బిల్లు ఉపసంహరించుకోవాలి: ఎస్. డిపి

**నందికొట్కూరు దీక్ష ప్రభ:** వాక్స్ బోర్డ్ చట్ట సవరణ బిల్లు ఉపసంహరించుకోవాలని నందికొట్కూరు పట్టణం పటేల్ సెంటర్ నందు వాక్ఫ సవరణ బిల్లుకు వెతిరేకంగా ముస్లిం మతపెద్దలు, జమియత్ ఉలమాలు,ముస్లిం సోదరులు, ఎస్ డి పి ఐ నాయకులు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ డి పి ఐ జిల్లా సభ్యులు అబ్దుల్ రెహ్మాన్ మరియు నందికొట్కూరు అసెంబ్లీ సభ్యులు ఆరిఫ్ మాట్లాడుతూ..బిజెపికి అనుకూలంగా ఉన్న వారిని కమిటీలో నియమించుకొని ప్రతిపక్షాల యొక్క అభిప్రాయాలను సూచనలను పరిగణంలోకి తీసుకోకుండా నేడు వాక్స్ బోర్డ్ చట్ట సవరణ బిల్లు ముందుకు తీసుకు రావడం విచారకరమన్నారు. వీటిపై పార్లమెంటులో చర్చించేందుకు సమయం ఇవ్వాలని ప్రతిపక్షాలు అడుగుతున్న లెక్కచేయకుండా ఆమోదానికి పెట్టడం జరిగిందని వారు ఆరోపించారు. వాక్ఫ సవరణ బిల్లును ఉపసంహరించకపోతే ఇటువంటి నిరసనలు మున్ముందు తీవ్రతరం చేస్తామని తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ: ఎమ్మెల్యే



**నందికొట్కూర్,దీక్ష ప్రభ:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి నందికొట్కూరు నియోజకవర్గం లోని కొత్తపల్లి మండలం, కొత్తపల్లి గ్రామం కు చెందిన సీతా గోకుల్ యాదవ్, తండ్రి సీతా శివరాముడుకి 35,000/- రూపాయలకు సంబంధించిన చెక్కును, మరియు కొత్తపల్లి మండలం దుద్యాల గ్రామానికి చెందిన బి.కావ్యకు 58,733/- రూపాయల చెక్కును, మరియు మాడుగుల గ్రామానికి చెందిన బోయ శిరీష కు 15,000/- రూపాయల సంబంధించి చెక్కును నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్త జయసూర్య చేతుల మీదుగా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కన్వీనర్ నారపురెడ్డి, నాయకులు నాగేశ్వరరావు యాదవ్,మహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేలుడు పదార్థాలు పేల్చే పద్ధతులపై అవగాహన

- రెండు రోజుల సాంకేతికత మార్పిడి కార్యక్రమం
- వక్తలుగా పరిశ్రమ-విద్యా నిపుణులు



పటాన్ చెరు,దీక్ష ప్రభ: గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'గనులు-క్వారీ పరిశ్రమ కోసం మౌలిక సదుపాయాలు, పేలుడు పదార్థాలు, పేల్చే పద్ధతుల'పై మే 9-10 తేదీలలో రెండు రోజుల సాంకేతికత మార్పిడి కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో పేలుడు సాంకేతికతలో పురోగతులు, ఉత్తమ పద్ధతులను అన్వేషించడానికి పరిశ్రమ నిపుణులు,విద్యావేత్తలు, నిపుణులను ఒకచోట చేర్చడం లక్ష్యంగా పెట్టుకున్నట్టు బుధవారం వెల్లడించారు. ప్రాజెక్టు మేనేజర్లు, బ్లాస్టింగ్ ఇంజనీర్లు, నియంత్రణ సంస్థలు, అమలు చేసే ఏజెన్సీలు, తవ్వకం కాంట్రాక్టర్లు, పేలుడు పదార్థాల తయారీదారులు, ఇన్ స్ట్రుమెంటేషన్ నిపుణులు, విద్యావేత్తలు, పరిశోధకులు తదితరులు జ్ఞానాన్ని మార్పిడి చేసుకోవడానికి,అనుభవాలను పంచుకోవడానికి,భారతీయ పరిశ్రమలో బ్లాస్టింగ్ టెక్నిక్ లను మెరుగుపరచడంపై వ్యూహరచన చేయడానికి ఒక ప్రత్యేక వేదికగా ఈ కార్యక్రమం తోడ్పడనుందన్నారు. బ్లాస్ట్ డిజైన్, ఫలితాలలో భూగర్భ శాస్త్రం పాత్రబీ పేలుడు పదార్థాలు, ప్రారంభ పరికరాలలో పురోగతిబీ ఉపరితరం-భూగర్భ తవ్వకాల కోసం బ్లాస్ట్ డిజైన్బీ బ్లాస్ట్ ఫలితాల అంచనాబీ బ్లాస్టింగ్-ఉపశమన వ్యూహాల యొక్క పర్యావరణ ప్రభావాలుబీ బ్లాస్ట్ నష్టం- ముందస్తు అంచనా-నియంత్రణ చర్యలుబీ నీటి కింద బ్లాస్టింగ్ టెక్నాలజీబీ పట్టణ వాతావరణంలో బ్లాస్టింగ్ పద్ధతులు అనే అంశాలపై ఈ నిపుణుల మార్గదర్శనం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రఖ్యాత నిపుణులు రిసోర్స్ పర్సన్లుగా పాల్గొంటారని, వారిలో గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వేదాల రామ శాస్త్రిబీ బెంగళూరులోని జాతీయ రాక్ మెకానిక్స్ సంస్థ పూర్వ డైరెక్టర్ డాక్టర్ హెచ్.ఎస్. వెంకటేష్,ఎన్ఐటీ రూర్కెలా ప్రొఫెసర్ సింగం జయంతుబీ వారణాసిలోని ఐఐటీ-బనారస్ హిందూ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ సంజయ్ శర్మబీ నాగపూర్ లోని సీఎస్ఐఆర్-మైనింగ్-ఇంధన పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ఎం. రాములుబీ నాగపూర్ విశ్వేశ్వరయ్య ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రొఫెసర్ ఎన్.ఆర్ థోటే తదితరులు పాల్గొంటారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం గనులు,క్వారీ పరిశ్రమలలో అత్యాధునిక పరిణామాలపై లోతైన అవగాహన పొందడానికి, బ్లాస్టింగ్ టెక్నాలజీ ఆవిష్కరణల గురించి తెలుసుకోవడానికి ఒక విలువైన అవకాశంగా అభివర్ణించారు.ఇందులో పాల్గొనాలనే ఆసక్తి ఉన్నవారు, ఇతర వివరాల కోసం డాక్టర్ జి.జ్యోతికుమారిని 9701928209ను సంప్రదించాలని, jganta@gitam.eduకు ఈ-మెయిల్ చేయాలని, లేదా వెబ్ లింక్ https://forms.gle/bcdoyFpJfNLLgj9G6. ను సందర్శించాలని సూచించారు.

# పటాన్ చెరు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కో ఆర్డినేటర్ గా వెన్నవరం ఆదర్శ్ రెడ్డి

- నియమించిన బీఆర్ఎస్ అధినేత, మజీ సీఎం కేసీఆర్

**రామచంద్రాపురం,దీక్ష ప్రభ:** ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో ఉమ్మడి మెదక్ జిల్లా బీఆర్ఎస్ నేతలతో బుధవారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లు సమావేశం అయ్యారు. ఏప్రిల్ 27న బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వరంగల్ లో ఏర్పాటు చేసే భారీ బహిరంగసభకు మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దిశనిర్దేశం చేశారు. పటాన్ చెరు నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వెన్నవరం ఆదర్శ్ రెడ్డిని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పటాన్ చెరు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ గా నియముంచడం జరిగింది. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావించి 25ఏళ్లు పూర్తయిన సందర్భంగా సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను జరిపేందుకు సన్నాహాలు గురించి చర్చించారు. ఇప్పటి నుంచే నియోజకవర్గాల వారిగా సన్నాహక సమావేశం పెట్టుకోవాలని నేతలకు దిశానిర్దేశం చేశారు.అలాగే ప్రతీ ఊరు నుంచి జెండా ఆవిష్కరించి, జనసమీకరణ చేసి సభను విజయవంతం చేయాలని వారు కోరారు. వారితో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.



# తెలుగు రాష్ట్రాల్లో ఎండల తీవ్ర

## క్రమంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్,దీక్షప్రభ:** వారంరోజులుగా ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతూనే ఉన్నాయి. అక్కడక్కడా వాతావరణంలో మార్పులు కనిపిస్తున్నా ఇప్పటికే అనేక చోట్ల గరిష్ట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరువగా ఉంటోంది. వాతావరణశాఖ హెచ్చరికలు మరింత భయపెడు తున్నాయి. ఏపీ, తెలంగాణలో సూర్యుడి విశ్వరూపంతో పలు ప్రాంతాలకు హెచ్చరికలు జారీ చేశారు. ఉష్ణోగ్రతలు మరింత పెరుగు తాయని ఐఎండీ అంచనా వేసింది. మరి ఏప్రిల్ మొదటి రోజునే ఇలా ఉంటే మున్ముందు పరిస్థితి ఎలాగుంటుందన్న ఆందోళన కలుగుతోంది. ఇదే ఇప్పుడు తీవ్ర భయాందోళనలు రేపుతోంది. ఎందుకంటే ఏప్రిల్, మే రెండు నెలలు తీవ్రంగా ఉండనున్నాయి. తెలుగు రాష్ట్రాలకు వాతావరణశాఖ డేంజర్ వార్నింగ్ ఇచ్చింది. రోజు రోజుకీ తెలుగు రాష్ట్రాల్లో భానుడు భగభగ మండిపోతున్నాడు. ఉదయం ఏడు గంటలకే చెంప చెళ్లుమనిపిస్తూ 8 గంటలకల్లా చుక్కలు చూపిస్తున్నాడు. సెగలు కక్కుతోన్న సూరీడు, పది గంటలకు నడినెత్తిన మంట పెట్టినట్టు పొగలు సెగలు రేపుతున్నాడు. వారం రోజులుగా ఏపీ, తెలంగాణలో ఎక్కడచూసినా ఇదే పరిస్థితి. పలు ప్రాంతాల్లో ఉదయం 11గంటలకే రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నా యంటే సూర్యుడి విశ్వరూపం అర్థంచేసుకోవచ్చు. పైగా రాబోయే మూడు రోజుల్లో ఎండలు మరింత తీవ్రంగా ఉంటాయంటూ వాతావరణశాఖ హెచ్చరించింది. అప్రమత్తంగా ఉండాలంటూ అలర్ట్ జారీ చేసింది. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో మధ్యాహ్నం ఇళ్ల నుంచి బయటికి రావడానికి జంకుతున్నారు. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలకు తోడు, వడగాల్పులు కూడా ఊహించని స్థాయిలో ఉంటుందని వాతావరణశాఖ హెచ్చరిస్తోంది. ఏప్రిల్ సెకండ్ వీక్ తర్వాత నిప్పుల కుంపటేనని హెచ్చరిస్తోంది. రాత్రుళ్లు సైతం గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కూలర్లు, ఎసిల మోతలు వినిపిస్తున్నాయి. సాధారణం కంటే 2,3 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వేసవి ప్రారంభంలోనే ఇలా ఉంటే ఇక రానున్న రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందో అని ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. రాత్రిపూట కూడా ఉక్కపోతతో జనం అల్లాడుతున్నారు. ఇరు రాష్ట్రాల్లో వడగాల్పులు ప్రభావం ఉంటుందని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, జగిత్యాల, నిజామాబాద్, సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబ్ నగర్, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల, నాగర్ కర్నూల్ జిల్లాల్లో క్రమంగా ఉష్ణోగ్రతల పెరుగుదల కనినిస్తోంది.

## 2న ప్రపంచ ఆటిజమ్ అవగాహన దినోత్సవం

**విజయవాడ,దీక్షప్రభ:** ప్రతి సంవత్సరం ఏప్రిల్ 2 వ తేదీన ప్రపంచ ఆటిజమ్ అవగాహన దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్నారు. 2008 నుంచి దీనిని ఆచరిస్తున్నారు. ఆటిజమ్ పై 18 డిసెంబర్ 2007 న ఆమోదించిన ఒక తీర్మానం ద్వారా ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ ప్రపంచ ఆటిజమ్ అవగాహన దినోత్సవాన్ని నిర్వహించడం ప్రారంభించింది. ఈ వ్యాధితో బాధపడే పెద్దలు,ప్రత్యేక అవసరాలు గల పిల్లల జీవితాలను మెరుగుపరచి, వారికి తోడ్పాటును అందించడం కోసం ఈ తీర్మానాన్ని ఆమోదించారు. ఆటిజమ్ అంటే.. కొందరు పిల్లలు ఎవరితోనూ కలవకపోవటం, ఒంటరిగా ఉండటానికే ఇష్టపడుతుండటం, సరిగా మాట్లాడలేకపోతుండటం వంటి భిన్న లక్షణాలను కలిగి ఉంటే వారికి ఆటిజమ్ ఉన్నట్టు. ఆటిజమ్ భిన్న విభాగాలకు విస్తరించిన ఎదుగల సమస్య. దీన్నే పర్వేసివ్ డెవలప్‌మెంటల్ డిజార్డర్స్ అంటారు. వీరందరిలోనూ కొన్ని రకాల లక్షణాలు ప్రత్యేకంగా కనబడతాయి. కొన్ని అంశాల్లో ఎదుగుదల అస్తవ్యస్త మవుతుంది.గుర్తించేదెలా. మరీ చిన్నవయసులో.. అకారణంగా నిరంతరంగా ఏడ్వటం గంటల తరబడి స్తబ్దుగా ఉండటం.. తల్లి దగ్గరకు తీసుకుంటున్నా పెద్దగా స్పందించకపోవటం.. పరిచిత వ్యక్తులను చూడగానే నవ్వక పోవటం? తల్లిదండ్రులు రమ్మని చేతులు చాచగానే ఉత్సాహంగా ముందుకు రావాల్సిన పిల్లల్లో అలాంటి స్పందనలేవీ కనిపించకపోవటంకాస్త పెద్దవయసులో..? మిగతా పిల్లలతో కలవకపోవటం పిలిస్తే పలకకపోతుండటం.. పెరిగే కొద్దీ ఒంటరిగా ఉండటానికే ఎక్కువగా ఇష్టపడుతుండటం..మనుషుల కంటే బొమ్మలు, వస్తువుల పట్ల ఆసక్తి ఎక్కువగా ఉండటం ఎవరైనా పలకరించినా వెంటనే సమాధానం ఇవ్వకపోవటం? కళ్లలో కళ్లు పెట్టి చూడకపోతుండటం.. ముఖంలో భావోద్వేగాలేవీ చూపించకపోతుండటం స్పీచ్ థెరపీ, లాంగ్వేజ్ స్టిమ్యులేషన్:? ఒక పద్ధతి ప్రకారం ఉదయం నుంచి రాత్రి వరకూ పిల్లలతో మాట్లాడుతుండటం, సంభాషణా సామర్థ్యం పెరిగేలా చూడటం అవసరం.

# పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్



లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్

- దోర్నకల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తా
- బీసిలకు 42 శాతం, ఎస్సీ వర్గీకరణ చారిత్రాత్మక బిల్లులు
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్

**నర్సింహులపేట,దీక్ష ప్రభ:** పేద వారి సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్ అన్నారు. బుధవారం డోర్నకల్ నియోజకవర్గంలోని నర్సింహులపేట మండలంలోని వంతడపల,పెద్దనాగారం, కొమ్ములవంచ,రామన్నగూడెం గ్రామాలలో..రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పేద ప్రజలకు పంపిణీ చేస్తున్న ఉచిత సన్నబియ్యం పథకాన్ని ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేద ప్రజలకు అందించే దొడ్డు బియ్యానికి బదులు సన్నబియ్యం అందించాలని ఒక దృఢ సంకల్పంతో రాష్ట్రం లో మేనిఫెస్టోలో చెప్పకుండా ఈ పథకాన్ని అమలు చేయడం జరిగిందన్నారు.రాష్ట్రంలో 3 కోట్ల 10 లక్షల మందికి ఆరు కిలోల సన్నబియ్యం అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. పథకాన్ని పౌర సరఫరాల శాఖ ద్వారా పకడ్బందీగా అమలు చేసి పేదవారికి అండగా ఉంటామని తెలిపారు.ప్రభుత్వం ఏర్పడిన 10 నెలల్లో 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల మేరకు రుణమాఫీ చేశామని, మొదట్లోనే రూ . 7,625 కోట్ల మేరకు రైతు భరోసా చెల్లించామని.. రైతు భరోసా 10 వేల నుంచి 12 వేలకు పెంచామని పేర్కొన్నారు. గతంలో దొడ్డు బియ్యం మెత్తగా ఉంటుందని.. మధ్య దళారులకు అమ్మి.. వారు దానిని రీసైక్లింగ్ చేసి మళ్లీ మనకు అమ్మే పరిస్థితి ఉండేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆ పరిస్థితులన్నీ చూసి పేద ప్రజలందరికీ ప్రతి ఒక్కరికి రేషన్ కార్డుపై దేశంలోనే మొట్ట మొదటిసారిగా రాష్ట్రంలో ఆరు కిలోల సన్నం బియ్యం అని పంపిణీ చేసస్తున్నారన్నారు. దేశంలో పేద ప్రజలకు ఉపయోగపడే ప్రతి ఒక్క పథకాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రారంభింప చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రస్తుతం ప్రతి ఇంటికి కరెంటును అందిస్తోందని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేస్తామన్నారు. ఇందులో భాగంగా మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,ఆరోగ్యశ్రీ 10 లక్షల పెంపు, ఇందిరమ్మ ఇల్లు, రైతు రుణమాఫీ, 500కి సిలిండర్, డోర్నకల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి కృషి చేస్తున్నానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని బీసీ కులగణన చేసి.. బీసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం జరిగిందని.. అలాగే 30సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న ఎస్సీ వర్గీకరణ చేయడం జరిగిందన్నారు.ఈ రెండు చారిత్రాత్మక బిల్లులో భాగస్వామ్యం కావడం అదృష్టంగా భావిస్తున్నాను అని తెలిపారు. రాజకీయంగా జన్మనిచ్చిన దోర్నకల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ చప్పిడి నాగరాజు, మండల స్పెషల్ ఆఫీసర్,జిల్లా సివిల్ సప్లై అధికారి ప్రేమ్ సాగర్, సివిల్ సప్లై డిఎం కృష్ణవేణి, మిషన్ భగీరథ గ్రీడ్ డిఈ స్వామి దాస్,నాయాబ్ తాసిల్దార్ సుధాకర్ నాయక్,విద్యుత్ శాఖ పాండు నాయక్,మండల గిర్ధవార్ అఖిల్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు రమేష్,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి,మాజీ సర్పంచ్ బొబ్బ సోమిరెడ్డి,లింగారెడ్డి,పిఏసిఎస్ డైరెక్టర్ రజినీకాంత్ రెడ్డి,క్లస్టర్ ఇంచార్జ్ వెన్నం రవీందర్ రెడ్డి,జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు చీర్ర సతీష్ గౌడ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పొన్న శ్రీకాంత్,డోర్నకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ యాదవ్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మహబూబ్ ఖాన్,బీసీ సెల్ అధ్యక్షులు వెంకన్న గౌడ్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు ధాత్రు నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రామకృష్ణ, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు ఉప్పాలయ్య యాదవ్, కామాటం వెంకన్న యాదవ్, రమేష్ నాయక్, ప్రవీణ్, నరేష్ గౌడ్,రామకృష్ణ,మల్లయ్య, మధుకర్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్, రాజేష్,వీరన్న,ఐలయ్య యాదవ్, జిల్లా నేతలు సయ్యద్ రఫీ,తోట సురేష్,వెంకట్ రెడ్డి, సోమలింగం, మండల నాయకులు అలువాల శ్రీను, దోమల యాదగిరి, కాసా యాకన్న, వెలిశాల యకయ్య, మధు, లింగన్న యాదవ్, ఉపేందర్, ముఖేష్,రమేష్,శ్రీనివాస్ రావు, రాజు,అశోక్ రెడ్డి, ఉపేందర్ గౌడ్, నిమ్మల శ్రీనివాస్, లచ్చు, రవీందర్ రెడ్డి, నరేష్, సురేష్, రేషన్ డీలర్లు ధర్మారెడ్డి,వేదయ్య తదితరులు పాల్గొన్నారు.

# దయచేసి ఆ భూములను కాపాడండి

**హైదరాబాద్,దీక్షప్రభ:** కేంద్రీయ విశ్వవిద్యాలయం సమీపంలోని 400 ఎకరాల భూములపై హెచ్‌సీయూ, తెలంగాణ ప్రభుత్వం మధ్య వివాదం రోజు రోజుకు ముదురుతోంది. ఆ భూముల్లో ఎన్నో వన్యప్రాణులు జీవిస్తున్నాయి. అక్కడి భూమిలోని చెట్ల నరికివేతను ఆపాలని విద్యార్థులు గత కొద్ది రోజులుగా ఆందోళన చేస్తున్నారు. అలాగే మరోవైపు జంతువులు, పర్యవరణానికి ప్రమాదం తేవద్దంటూ పలువురు టాలీవుడ్ సెలబ్రెటీ–లు ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యార్థులకు మద్దతు తెలుపుతూ సోషల్ మీడియా వేదికగా పోస్ట్ లు చేస్తున్నారు. తాజాగా ఈ వివాదంపై సినీనటి రేణుదేశాయ్ స్పందిస్తూ ’ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి హృదయపూర్వకంగా చేస్తున్న ఓ విన్నపం. నాకు రెండు రోజుల క్రితం ఐఈ÷ఖ భూముల వ్యవహారం గురించి తెలిసింది. అందుకు సంబంధించి కొన్ని విషయాలు కనుకున్నాను. రేవంత్ రెడ్డి గారు మీకు ఒక తల్లిగా రిక్వెస్ట్ చేస్తున్నాను, నాకు ఇప్పుడు 44సంవత్సరాలు రేపో మాపో చనిపోతాను.

# బోగస్ బోనస్ చెల్లింపుల్లో రూ.50 లక్షల అవినీతి..!

- బయట వడ్లు అమ్ముకున్న రైతుల పేర్లతో కౌలునామాలు సృష్టించారు
- తప్పు చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి
- సహకరించిన రైస్ మిల్లులకు ఈసారి అలాట్మెంట్ ఇవ్వొద్దు
- సొసైటీ ముందు ధర్నాలో రైతులు,సీపీఐ నాయకుల డిమాండ్





**కోటగిరి,దీక్ష ప్రభ:** కోటగిరి సొసైటీ కేంద్రంగా జరిగిన బోగస్ బోనస్ చెల్లింపుల్లో రూ.50 లక్షల వరకు అవినీతి జరిగిందని సీపీఐ బాన్సువాడ నియోజకవర్గ ఇంఛార్జ్ దుబాస్ రాములు పేర్కొన్నారు. ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన క్వింటాలుకు రూ.500 బోనస్ ఇచ్చే పథకానికి కోటగిరిలో అధికార పార్టీ నాయకులు తూట్లు పొడిచారని బోగస్ రైతుల పేర్లతో బోనస్ మింగిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని రైతులు,సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. కోటగిరి మండల కేంద్రంలోని సొసైటీ ఎదుట రైతులు సీపీఐ ఆద్వర్యంలో బుధవారము బోనస్ చెల్లింపుల్లో జరిగిన అక్రమాలపై అధికారులు నిజాలు నిగ్గు తేల్చాలని,తప్పు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా బాన్సువాడ నియోజకవర్గ సిపిఐ పార్టీ ఇన్చార్జ్ దుబాస్ రాములు మాట్లాడుతూ.గత ఖరీఫ్ సీజన్‌లో పంట చేతికొచ్చే సమయానికి అకాల వర్షాలు పడటంతో 70 శాతం రైతులు ముందే బయట వడ్లు అమ్ముకున్నారని బయట వడ్లు అమ్ముకున్న చాలా మంది రైతుల పేర్లతో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో వడ్లు అమ్మినట్లు పేపర్లు సృష్టించి కొందరు బోగస్ రైతుల పేర్లతో అప్పటి వ్యవసాయ అధికారి అండతో కౌలునామా లు సృష్టించి క్వింటాలుకు రూ.300 లు మద్దతు ధర,రూ.500లు బోనస్ కలిపి క్వింటాలుకు రూ. 800 నొక్కేశారని తెలిపారు.కోటగిరి మండల కేంద్రంలోని ఎస్ఏ ట్రేడర్స్,జీఎంకే ఇండస్ట్రీస్, సాయి ఆగ్రో ఇండస్ట్రీస్,ఎక్లాస్ పూర్ లోని ఓం సాయి రైస్ మిల్ కేంద్రంగా బోనస్ బాగోతం నడిచినట్లు ఆరోపించారు. బోనస్ డబ్బులు కాజేసిన బోగస్ రైతులకు సహకరించిన రైస్‌మిల్లులపై విజిలెన్స్ విచారణ జరిపించి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.బోనస్ చెల్లింపుల అక్రమాలకు సహకరించిన రైస్‌మిల్లర్లకు ఈసారి అలాట్మెంట్ ఇవ్వొద్దని అధికారులను కోరారు.అధికారులు కోటగిరిలో జరిగిన బోనస్ అక్రమాలపై వెంటనే విచారణ జరిపి అక్రమాలకు పాల్పడ్డ సొసైటీ చైర్మన్, సెక్రెటరీ, బోగస్ రైతుల నుండి బోనస్ డబ్బులు రికవరీ చేయాలన్నారు. బోనస్ అక్రమాలకు సహకరించిన అప్పటి కోటగిరి వ్యవసాయ అధికారిపై శాఖా పరమైన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోకపోతే సీపీఐ ఆద్వర్యంలో మరిన్ని ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి విఠల్ గౌడ్ ,నాయకులు నల్ల గంగాధర్, బుడాల రాములు, కోటగిరి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద్, మాజీ ఎంపీటీసీ సలీం,కూచి సాయిబాబు, నజీర్, చోటోమియా,దాదు, నల్ల నరసయ్య, బూడాల శివరాజు, హనుమాన్లు,సో హెల్,వాజిద్, పాకాల సాయిలు,ఆకుల లక్ష్మణ్, ఎర్ర సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# ఔదార్యంలో రతన్ టాటా టాప్

- ఆస్తిని అందరికి పంచిన తీరు అభినందనీయం
- వీలునామాలో ప్రకటించిన తీరుపై సర్వత్రా చర్చ

**న్యూఢిల్లీ,దీక్షప్రభ:** భారత దేశం ఉన్నంత కాలం రతన్ టాటా పేరు చిరస్మరణీయంగా ఉంటుంది. అంతటి సేవా గుణానికి ప్రతీక ఆయన అని వేరుగా చెప్పనక్కరలేదు. బతికుండగానే దేశం కోసం ఎన్నో త్యాగాలను చేశారు. ఎంతో సేవ చేశారు. దేశం పారిశ్రామికంగా వృద్ధి చెందేందుకు అనేక చర్యలు తీసుకున్న పారిశ్రామికవేత్తగా పేరు గడించారు. గతేడాది చనిపోయిన రతన్ టాటా ఔదార్యం మరోసారి వెల్లడైంది. తన వీలునామాలో రూ. 3800 కోట్ల ఆస్తిని దాతృత్వానికి ఇచ్చారు. ఆస్తుల్లో సింహభాగాన్ని ఛారిటీలకు కేటాయించారు. మిగిలిన దానిని కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఉద్యోగులు, జంతువుకు చెందేలా వీలునామా రాశారు. రతన్ టాటాకు రూ. 10 వేల కోట్ల ఆస్తులు ఉండగా, రూ. 3800 కోట్లను దానధర్మాలకే వినియోగించారు. రతన్ టాటా గతేడాది అక్టోబర్ 9 మరణించారు. ఆయన వీలునామా తాజాగా వెలుగులోకి వచ్చింది. తన ఆస్తిలో చాలా ఎక్కువ భాగాన్ని రతన్ టాటా ఎండోమెంట్ ఫౌండేషన్, రతన్ టాటా ఎండోమెంట్ ట్రస్ట్‌లకు కేటాయించారు. షేర్లు, ఇతర పెట్టుబడులు, ఆస్తులు దాతృత్వానికే చెందుతాయని వీలునామాలో పేర్కొన్నారు. బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్లు–, స్టాక్స్ మొత్తం రూ. 800 కోట్లలో మూడోవంతును తన సవతి తల్లి కుమార్తెలైన షరీన్ జేజీబాయి, డియాన్నా జేజీబాయికి రాశారు. రూ. 800 కోట్లలో మూడో వంతును టాటా మాజీ ఉద్యోగి, అత్యంత ఆప్తుడైన మోహిని ఎం దత్తాకు ఇచ్చారు.తన ప్రాణ స్నేహితుడైన మోహ్లీ మిస్త్రీక్రి అలీబాగ్‌లో ఇంటిని, మూడు తుపాకులను ఇచ్చారు. తన పెంపుడు జంతువుల కోసం ఆయన రూ. 12 లక్షలు కేటాయించారు. తన వద్ద ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్‌గా పనిచేసిన శంతను నాయుడికి ఇచ్చిన ఎడ్యుకేషన్ లోన్‌ని మాఫీ చేశారు. పొరుగింటి వ్యక్తి జేక్ మాలైట్ కు ఇచ్చిన వడ్డీ లేని రుణాన్ని మాఫీ చేశారు. ఇదిలా ఉంటే తన వద్ద పనిచేసని వంటవాడిని కూడా రతన్ టాటా మరిచిపోలేదు. తనకు ఎప్పటి నుంచో వండిపెడుతున్న కుక్ రజన్ షాకు రూ. 1 కోటి ఇచ్చాడు. ఇంటి పనులు చేసే సుబ్బయ్యకు రూ. 66 లక్షలు, సెక్రటరీ డెల్నాజ్‌కి రూ. 10 లక్షలు ఇవ్వాలని వీలునామాలో పేర్కొన్నాడు. ఇప్పుడా వీలునామపై సర్వత్రా చర్చించుకుంటున్నారు. ఆయన ఔదార్యాన్ని శ్లాఘిస్తున్నారు.

Printed,Published,Edited, & owned by **Rathod Vinod Kumar** Published from **SNEHITHA PUBLICATIONS** Falcon Printing press, # 1-2-201,Shop No.2,Khan Street Zaheerabad Town,Sangareddy District,Telangana State pin code :502220, Printed At Falcon Printing Press # 1-2-201,Shop No.2,Khan Street Zaheerabad Town,Sangareddy District,Telangana State pin code: 502220, Editor: **Rathod Vinod Kumar.** RNI NO. TELTEL/2023/87655,Cell : 9550021491,7893532721, Gmail: deekshaprabhatelugudaily@gmail.com